# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: సాయి కృష్ణ, సంపుటి : 01 సంచిక - 241 పేజీలు - 6 మంగళవారం 23 జూలై 2024



## విలేకరులు కావలెను


**తొలి అక్షరం తెలుగు దిన పత్రిక**

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.




## చంద్రబాబుతో హర్యానా గవర్నర్ దత్తాత్రేయ భేటీ

**తొలి అక్షరం/అమరావతి,జూలై 22:**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఉండవల్లిలోని వారి నివాసం లో సోమవారం హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ కలుసుకున్నారు. వారు పరస్పరం అభినందించుకున్నారు.



## మూసీ నది ప్రక్షాళనకు సహకరించండి

- శుద్ధి పనులకు రూ.4 వేల కోట్లు కేటాయించాలి కేంద్రమంత్రి పాటిల్‌ను కలిసి కోరిన సిఎం రేవంత్
- గ్యాస్ రాయితీని నేరుగా ఓఎంసీలకు చెల్లించే అవకాశం కల్పించండి : కేంద్ర మంత్రి పూరీకి సిఎం రేవంత్ విజ్ఞప్తి



**తొలి అక్షరం/దిల్లీ,జూలై 22:** తెలంగాణ ప్రభుత్వం రూ. 1.5 లక్షల కోట్లతో చేపడుతున్న మూసీ రివర్ ప్రక్షాళనకు సహకరించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంలోని మురికి నీరంతా మూసీలో చేరుతుందని, దానిని శుద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి నట్లు కేంద్ర మంత్రికి వివరించారు. జాతీయ నదీ పరిరక్షణ ప్రణాళిక కింద మురికి నీటి శుద్ధి పనులకు రూ. 4 వేల కోట్లు కేటాయించాలని పాటిల్‌ను కోరారు. రెండ్రోజుల దిల్లీ పర్యటనలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర జల్ శక్తి మంత్రి సిఆర్ పాటిల్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది డెవలప్‌మెంట్, రాష్ట్రంలోని ఇళ్లకు నల్లా కనెక్షన్ల కోసం పెద్దఎత్తున నిధులు ఇవ్వాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే గోదావరి నదీ జలాలతో ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌లను నింపే

వివరాలు 2లో

# దిల్లీలో బిజీబిజీగా సిఎం రేవంత్

**● కాంగ్రెస్ నేతలు ఖర్గే, ప్రియాంకలతో భేటీకేబినెట్ విస్తరణ, వరంగల్ సభతో సహా రాష్ట్ర రాజకీయాలపై చర్చ**

**తొలి అక్షరం/దిల్లీ,జూలై 22:** సీఎం రేవంత్ రెడ్డి దిల్లీ పర్యటనలో బిజిబిజిగా గడిపారు.కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీని కలిశారు. ఆ తరవాత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతోనూ సమావేశం అయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపదాస్ మున్షీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రియాంక, ఖర్గేలతో సమావేశం అయ్యారు. నామినేటెడ్ పదవులు, కేబినెట్ విస్తరణ, వరంగల్ సభ గురించి నేతలు చర్చించినట్లు తెలుస్తుంది. అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటి అయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ అంశాలను వివరించడంతోపాటు.. రైతు రుణమాఫీ, రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో ఉండబోయే కీలక అంశాలను వివరించే చాన్స్ ఉంది. అలాగే ఈ నెలాఖరులో వరంగల్‌లో రైతు కృతజ్ఞత సభను నిర్వహించే అంశాలను హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లనున్నారు. ఈ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించినందున..దిల్లీ పర్యటనలో రాహుల్‌ను కలిసి ఆహ్వానించనున్నట్లు తెలిసింది.అగ్రనేతలతో భేటీకి ముందు పార్టీ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో రేవంత్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పీసీసీ కొత్త చీఫ్ నియామకం, కేబినెట్ విస్తరణ, నామినేటెడ్ పదవులపై చర్చించనున్నారు. దిల్లీ పర్యటనలో పొలిటికల్ అంశాలతో పాటు, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సీఎం ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో ఆయన భేటీ అయ్యారు.

## నేడు అసెంబ్లీకి కేసీఆర్..?

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 22 :** లోక్సభ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మళ్లీ యాక్టివ్ అవనున్నారు. మంగళవారం మధ్యాహ్నం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్లో బీఆర్ఎస్ శాసనస భపక్ష సమావేశం జరగనుంది.ఈ సమావేశానికి కేసీఆర్ అధ్యక్షత వహించనున్నారు. ఈ సమావేశానికి ముందు మంగళవారం ఉదయం నుంచి ప్రారంభమవనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్షనేత హెూదాలో కేసీఆర్ తొలిసారిగా హాజరయ్యే అవకాశాలున్నాయని తెలుస్తోంది.



## కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్




## నూతన చట్టాలపై మీ వైఖరి చెప్పాల్సిందే.. సర్కార్‌కు కేటీఆర్ లేఖ




# నేడు కేంద్ర బడ్జెట్

**- వరుసగా ఏడోసారి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న ఆర్థిక మంత్రి నిర్మలమొదటి సారిగా సంకీర్ణ మద్దతుతో మోదీ ప్రభుత్వం బడ్జెట్**







**తొలి అక్షరం/దిల్లీ,జూలై 22:**నేడు పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2024-25కు సంబంధించి పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశ పెట్టనుంది.ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం వోట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. ఏటా అంకెల గారడీతో బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం, మొక్కుబడిగా ప్రసంగం చేయడం షరా మామూలే. గత పదేళ్లలో ఎన్నో ఆశలతో ఎదురుచూస్తున్న వారికి ఏ రకంగానూ బడ్జెట్‌లో ఊరడిరపు కలగలేదు. ఈ క్రమంలో మంగళవారం ప్రవేశ పెట్టబోయే బడ్జెట్‌పై దేశ ప్రజల్లో సహజంగానే ఆసక్తి కలుగు తుంది. గత పదేళ్లకు భిన్నంగా బడ్జెట్ ఉంటుందా అన్న ఆసక్తి, ఉత్కంఠ కూడా కలుగుతుంది.దానికి కారణం గత పదేళ్లుగా బిజెపి ఏ పార్టీ మద్దతు లేకుండా ఏర్పాటు చేయగలిగే స్థితిలో ఉండడంతో సహజంగానే తాము కోరుకున్నట్లుగానే బడ్జెట్‌ను రూపొందించడం జరిగింది. అయితే తొలిసారి మిత్ర పక్షాల మద్ధతుతో సంకీర్ణంలోకి అడుగుపెట్టిన మోదీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న తొలి బడ్జెట్ కావడంతో విపక్షాలతో సహా, అన్ని తరగతుల ప్రజలు కూడా గతంలో ఎప్పుడూ లేనంతగా ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టే బడ్జెట్‌పై సర్వత్రా చర్చ సాగుతుంది.ఇక దేశ పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏడోసారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఇక సోమవారం ఆమె పార్లమెంటులో ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టారు. కాగా నిర్మలా సీతారామన్ పేరిట వరుసగా ఏడు బడ్జెట్‌లు సమర్పించిన రికార్డు నమోదు కానుంది. ఇప్పటి వరకు ఈ రికార్డు మొరార్జీ దేశాయ్ పేరిట ఉంది. బడ్జెట్‌ను ప్రవేశ పెట్టేందుకు నిర్మలా సీతారామన్ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

## ఇక పద్మశ్రీ గ్రహీతలకు పింఛన్.. ఉత్తర్వులు జారీ తెలంగాణ ప్రభుత్వం...




**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 22 :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు! పద్మశ్రీ అవార్డులు ప్రకటంచగానే శిల్పారామం లో ఘనంగా సత్కరించిన విషయం విదితమే! ఇటీవలే పద్మశ్రీ గ్రహీతలకు ఒక్కొక్కరికి 25 లక్షలు నజరానా అందించగా, ప్రతి నెలా 25 వేల రూపాయలు పిం ఛనుకు సంబంధించి ఇవాళ జివో విడుదల చేశారు. ఇక నుంచి ప్రతి నెల 25 వేల రూపాయల గౌరవ పెన్షన్ అందుతు ందని సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కనుమరుగవుతున్న కళలను గుర్తించి, వాటిని భవిష్యత్తు తరాలకు అందించే కళాకారులను ప్రోత్సహించేందుకు సీయం రేంవత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. అందులో భాగంగా ఇటీవలే పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప తదితరులకు ప్రతీ నెల25 వేల రూ.ల ప్రత్యేక పింఛన్ మంజూరు చేస్తూ జీవో జారీ చేసినట్లు వివరించారు. ఇక నుంచి సాంస్కృతిక శాఖ ద్వా రా పింఛన్ డబ్బులు నేరుగా వారి ఖాతాల్లో జమ అవుతాయి.

## మూసీ నది ప్రక్షాళనకు సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

పనుల కోసం మరో రూ.6వేల కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్లను గోదావరి నీటితో నింపితే హైదరాబాద్‌కు నీటి కష్టాలు ఉండవని కేంద్ర మంత్రికి రేవంత్ రెడ్డి వివరించారు.2019లో జల్ జీవన్ మిషన్ ప్రారంభమైనా తెలంగాణకు ఇంత వరకూ నిధులు ఇవ్వలేదని గుర్తు చేశారు. రాష్ట్రంలోని 7.85లక్షల ఇళ్లకు నల్లా కనెక్షన్ లేదని పాటిల్ దృష్టికి తీసుకెళ్లారు. నల్లా లేని ఇళ్లతోపాటు పీఎంఏవై అర్బన్, రూరల్ కింద చేపట్టే ఇళ్లకు సైతం నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు రూ.16,100 కోట్లు వ్యయం అవుతుందని తెలిపారు. ఈ ఏడాది నుంచి తెలంగాణకు జల్ జీవన్ మిషన్ నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.రాయితీని నేరుగా ఓఎంసీలకు చెల్లించే అవకాశం కల్పించండి : రూ. 500కు 'గ్యాస్'పై కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ విజ్ఞప్తి ఆరు గ్యారంటీలలో భాగంగా తెలంగాణలో రూ. 500కే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్న విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రి మంత్రి హర్దీప్ సింగ్ పూరీ దృష్టికి తీసుకుని వొచ్చారు. సోమవారం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్‌లతో కలిసి సిఎం రేవంత్ కేంద్ర మంత్రి పూరీని కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రూ. 500లకు గ్యాస్ సిలిండర్ సరఫరాపై వినియోగదారులకు ఇచ్చే రాయితీని నేరుగా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలకు(ఓఎంసీ) చెల్లించే అవకాశాన్ని కల్పించాలని కేంద్ర మంత్రికి సిఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు.

## స్మిత సబర్వాల్ వ్యాఖ్యలపై బాలలత స్ట్రాంగ్ కౌంటర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 22 :** సివిల్స్‌లో దివ్యాంగుల కోటా అవసరమా అంటూ సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా సంచల నంగా మారాయి.స్మిత వ్యాఖ్యలను పలువురు తీవ్రంగా తప్పుబడుతున్నారు. తాజాగా... ప్రముఖ మోటివేటర్, సీఎస్‌బీ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకురాలు బాలలత స్పందిస్తూ స్మితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగవైకల్యం ఉన్నవారి గురించి మాట్లాడటానికి స్మిత సబర్వాల్‌కు ఉన్న అర్హత ఏంటో చెప్పాలని ప్రశ్నించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. జ్యుడిషియరీ, పార్లమెంటరీ వ్యవస్థలు తీసుకునే నిర్ణయాలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. అసలు ఫీల్డ్‌లో పరిగెత్తుతూ స్మిత సబర్వాల్ ఎంతకాలం పనిచేశారని నిలదీశారు. వివక్షకు గురవుతున్న వికలాంగులను స్మిత సబర్వాల్ మాటలు మరింత కుంగదీశాయన్నారు. సీఎం అయ్యాక రేవంత్ రెడ్డి మొదట అపాయింట్‌మెంట్ వికలాంగురాలికి ఇచ్చారని గుర్తు చేశారు. స్మిత తన మాటలు వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారా? లేక ప్రభుత్వం తరపున మాట్లాడుతున్నారా అనేది తెల్చాలన్నారు.**స్మితకు సవాల్...**కోడ్ ఆఫ్ కండెక్ట్, సివిల్ సర్వేంట్ క్రమశిక్షణ రాహిత్యం కింద స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగవైకల్యం ఉన్న జై పాల్ రెడ్డి ఉత్తమ పార్లమెంటరీ సాధించారని తెలిపారు. స్మిత సబర్వాల్‌పైన చర్యలు తీసుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డిని కోరుతున్నామన్నారు. రేపటిలోగా ప్రభుత్వం ఈ అంశంపైన స్పందించకపోతే టాంక్ బండ్‌పైన నిరసన తెలియజేస్తామని బాలలత స్పష్టం చేశారు.**స్మిత వ్యాఖ్యలివే...**"ఐఏఎస్, ఐపీఎస్ వంటి సివిల్ సర్వీసు ఉద్యో గాలకు ఎక్కువగా క్షేత్ర స్థాయిలో పని చేయాల్సి ఉంటుంది.. ప్రజల కష్టాలను నేరుగా వినాల్సి ఉంటుంది.. ఇందుకు శారీరక దృఢత్వం, అవసరం.. కొన్నిసార్లు కఠిన సమయాల్లో పని చేయాల్సి ఉంటుంది.. వైకల్యం ఉన్న వారిని గౌరవిస్తున్నాను... కానీ వైకల్యం ఉన్న పైలట్‌ను విమానయాన సంస్థలు నియమిం చుకుంటాయా? వైకల్యం ఉన్న సర్జన్ సేవలను మీరు విశ్వసి స్తారా?" అంటూ ఐఏఎస్ అధికారిని స్మితసబర్వాల్ ట్వీట్ చేశా రు. అయితే దివ్యాంగులపై స్మిత వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# 317 జీవోపై రాష్ట్ర సచివాలయంలో జరిగిన క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**తొలి అక్షరం/మంథని/హైదరాబాద్:** 317 జీవోపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి అధ్యక్షతన సోమవారం క్యాబినెట్ సబ్ కమిటీ సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో–క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర మాత్యులు గౌరవ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. –క్యాబినెట్ సబ్ కమిటీ సమావేశం లో వివిధ శాఖల ఉన్నతాధికారులు నవీన్ మిట్టల్, మహేష్ కుమార్ ఎక్కా దత్, హోంశాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్తా, పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చైర్మన్ శ్రీనివాసరావు, అడిషనల్ డీజీ షికా గోయల్, రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కార్యదర్శి శ్రీమతి క్రిస్టినా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీమతి దేవసేన, ఇంటర్మీడియట్ బోర్డ్ డైరెక్టర్ శృతి ఓజా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకులాల కార్యదర్శి శ్రీమతి అలుగు వర్షిని, సోషల్ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి N. శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శి అలోక్ కుమార్, ఆయుష్ డైరెక్టర్ ప్రశాంతి, విద్యా శాఖ సంచాలకులు వెంకట నరసింహ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు వినయ్ కృష్ణారెడ్డి, బూసని వెంకటేశ్వరరావు తదితర వివిధ శాఖల ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు న్యాయం జరిగేలా చూడాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 22 :** కేంద్ర బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రులు స్పందించి తెలంగాణకు తగిన నిధులు వచ్చేలా చూడాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ విభజన హామీలకు సంబంధించి బడ్జెట్ లో నిధులు కేటాయించే విధంగా రాజకీయాలకు అతీతంగా కిషన్ రెడ్డి చొరవచూపాలని కోరారు. సచివాలయ ప్రాంగణంలోని మీడియా సెంటర్ లో మంత్రి పొన్నం మాట్లాడారు. ఆషాఢ మాస బోనాల ఉత్సవాలు జూలై 7 నుంచి గోల్కొండ, ఉజ్జయిని మహం కాళి, లాల్ దర్వాజా బోనాల వరకు శుభాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రత్యేకంగా హైదరాబాద్ కు సంబంధించి డిఎంఎఫ్‌టి నిధులు కేటాయించడం లేదని తెలిపారు. మెట్రో వాటర్ వర్కస్, మౌలిక సదుపాయాలు, చెరువుల అభివృద్ధి, 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు చొరవ ,మెట్రో, ఔటర్ రింగ్ రోడ్డు వంటి అంశాలపై రాష్ట్రానికి న్యాయం చేయాలని కోరారు. కేంద్రం నుంచి రావాల్సిన బకాయిలు విడుదల చేయాలని, పదేళ్లుగా తెలంగాణకు స్మార్ట్ సిటీల విషయంలో అన్యా యం జరిగిందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్లు పెంచాలని, 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు పెంచలేదని, ఇప్పటికైనా పెంచాలని డిమాండ్ చేశారు. నవోదయ,సైనిక్ స్కూల్ లు మంజూరు చేయాలని, బయ్యారం ఉక్కు కర్మాగారంతో పాటు విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు, గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గించాలని, ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కూడా రాష్ట్రాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.గతంలో టూరిజం మంత్రిగా ఉన్న సమయంలో కిషన్ రెడ్డి రాష్ట్రంలోని చారిత్రక, పర్యాటక ప్రాంతా లకు ఒక్క రూపాయి నిధులు విడుదల చేయలేదని ఆరోపించారు. హైదరాబాద్ ని టూరిజం ప్లేస్ గా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక నిధులు తీసుకురావాలని, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్స్ కు, ఉస్మానియా యూనివర్సిటీ, అగ్రికల్చ రల్ యూనివర్సిటీకి నిధులు కేటాయించాలన్నారు. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కాపాడటానికి మేము అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.17 మంది




లోక్ సభ, 8 మంది రాజ్యసభ సభ్యులు సమన్వయం చేసుకొని కలిసి పనిచేస్తామని, ఇరు రాష్ట్రాల మధ్య సమస్యలపై అధికారులతో కమిటీ తర్వాత మంత్రులు, ముఖ్యమంత్రుల స్థాయిలో పరిష్కారం చేసుకుంటామని వివరించారు. పార్టీలు వేరు..రాష్ట్ర ప్రయోజనాల వేరని, తెలంగాణ ప్రయోజనాల కోసం మేమంతా కలిసి పని చేస్తామని మంత్రి పొన్న ప్రభాకర్ తెలిపారు.

# మరో మూడ్రోజులపాటు వర్షాలు.. అప్రమత్తమైన అధికారులు..

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 22 :** తెలంగాణ రాష్ట్రంలో మరో మూడ్రోజులపాటు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో జిల్లా కలెక్టర్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అప్రమత్తం చేశారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లతో ఆమె టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో గత వారం రోజులుగా విస్తారంగా కురుస్తున్న వర్షాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం సమీక్షిస్తున్నారని, జిల్లాల్లో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆమె ఆదేశించారు. ముందుగానే పునరావాస కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని, పోలీస్, ఇరిగేషన్, పంచాయతీరాజ్, అగ్నిమాపక శాఖ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ తదితర శాఖలు సమన్వయంతో పని చేసేలా చూడాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. డీజీపీ జితేందర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా సైతం సమీక్షలో పాల్గొన్నారు.రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు నిండాయని అవి తెగకుండా తగు ముందస్తు చర్యలు చేపట్టాలని సీఎస్ ఆదేశించారు. ఇప్పటికే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో NDRF బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె చెప్పుకొచ్చారు. అన్ని జిల్లాల్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్?లను ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. ఏదైనా అత్యవసర సహాయం కావాలంటే ఏ సమయంలోనైనా తనను సంప్రదించాలని జిల్లా కలెక్టర్లకు శాంతి కుమారి తెలిపారు. ప్రధానంగా లోతట్టు ప్రాంతాలు, చెరువు కట్టలు తదితర ప్రాంతాల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు. పారే వాగులను ఎవ్వరూ దాటకుండా ఆయా ప్రాంతాలలో తగు బందోబస్తు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇప్పటికే జిల్లాల్లో దెబ్బతిన్న నివాస గృహాలు, ఇతర నష్టాలపై ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక సమర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.రాష్ట్రంలోని పోలీస్ కమిషనర్లు, ఎస్పీలు జిల్లా కలెక్టర్లతోపాటు ఇతర ప్రభుత్వ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నట్లు సీఎస్‌కు డీజీపీ జితేందర్ తెలిపారు. ఇప్పటివరకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని, పోలీస్ అధికారులందరూ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నట్లు డీజీపీ వెల్లడించారు. ప్రణాళికా శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ సుల్తానియా మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో మూడ్రోజులపాటు ఒక మోస్తరు నుంచి భారీ



వర్షాలు కురుస్తాయని చెప్పారు. అలాగే గంటకు 30నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందన్నారు. భద్రాచలం వద్ద ఇప్పటికే రెండో ప్రమాద హెచ్చరిక ప్రకటించామని, 53అడుగులకు చేరితే మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ సీఎస్‌కు చెప్పారు.

## నూతన చట్టాలపై మీ వైఖరి చెప్పాల్సిందే.. సర్కార్‌కు కేటీఆర్ లేఖ

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 22 :** దేశంలో అమలులోకి వచ్చిన నూతన న్యాయ చట్టాల పైన రాష్ట్ర ప్రభుత్వం తన వైఖరి వెల్లడించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. వివిధ వర్గాల నుంచి కొత్త న్యాయ చట్టాలపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఈ చట్టాలలో ఉన్న పలు నిబంధనలు, సెక్షన్లు ప్రజల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగించేలా, వ్యక్తి స్వేచ్ఛను హరించేలా ఉన్నాయన్నారు.నూతన చట్టాల్లో పేర్కొన్న అనేక సెక్షన్ల వల్ల రాష్ట్రంలో పోలీస్ రాజ్యాన్ని తీసుకువచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కర్నాటక ముఖ్యమంత్రులు ఈ చట్టాల అమలును వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. నూతన చట్టాలపైన విస్తృతంగా చర్చ జరగాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో వీటిపైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, ఇక్కడి కాంగ్రెస్ పార్టీ తన వైఖరిని వెల్లడి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలకు దశాబ్దాలుగా కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న తెలంగాణ గడ్డపైన నిరంకుశ నియంతృత్వ నూతన క్రిమినల్ చట్టాలను ఇక్కడ యధాతథంగా అమలు చేయడమే రాష్ట్ర సర్కారు లక్ష్యమా.. లేక తమిళనాడు, కర్నాటక, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల మాదిరిగా సవరణలు తీసుకొస్తారా అనే విషయాన్ని ఈ అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టం చేయాలన్నారు.ఇప్పటికైనా రేవంత్ సర్కారు వెంటనే తన నిర్ణయాన్ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. నూతన చట్టాల్లో ఉన్న నియంతృత్వ పూరిత సెక్షన్లను సవరించాలని కేంద్ర ప్రభుత్వానికి వెంటనే లేఖ రాయాలన్నారు. దీంతో పాటు ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్రం తరపున ఒక తీర్మానాన్ని కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఈ ప్రభుత్వాన్ని ప్రజలు నిరంకుశ ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా పరిగణిస్తారని గుర్తుంచుకోవాలని కేటీఆర్ లేఖలో పేర్కొన్నారు.



## కవిత బెయిల్‌పై విచారణ వాయిదా.. ఇప్పట్లో కష్టమేనా..!?



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 22:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై విచారణ మరోసారి వాయిదా పడింది.సోమవారం కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో విచారణకు రాగా... ఆగస్టు 5కు కోర్టు వాయిదా వేసింది. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందని జూలై 8న కవిత తరపు న్యాయవాదులు పిటిషన్ వేసి వాదనలు వినిపించారు. సీబీఐ కవితను 2024 ఏప్రిల్ 11న అక్రమంగా అరెస్టు చేసిందని కోర్టుకు తెలిపారు. జూన్ 7న సీబీఐ అసంపూర్తి ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. సీబీఐ చార్జ్‌షీటులో తప్పులు ఉన్నాయని కోర్టు కూడా పేర్కొంది. సీఆర్పీసీ167(2) ప్రకారం కవిత డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు ఉందని... ఏడు ఏళ్ళ శిక్ష పడే కేసులో 60 రోజుల వరకు మాత్రమే కస్టడీకి అవకాశం ఉందని... తాము డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన జూలై 6 తేదీ నాటికి కవిత 86 రోజుల కస్టడీ పూర్తి అయ్యిందని ఢిల్లీ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదనలు వినిపించారు. ఈరోజు మరోసారి పిటిషన్‌పై విచారణకు రాగా.. కోర్టు ఆగస్టు 5కు వాయిదా వేసింది.కాగా.. ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్ట్ అయిన కవిత దాదాపు నాలుగు నెలలుగా తీహార్ జైలులోనే ఉన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేసులు నమోదు చేసిన సీబీఐ, ఈడీ... కవితను అదుపులోకి తీసుకున్నాయి. అయితే కవిత అరెస్ట్ నాటి నుంచి బెయిల్ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు. అనేక మార్లు బెయిల్ మంజూరు చేయాలంటూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు పిటిషన్ వేయడం... అందుకు కోర్టు ధిక్కరచడం షరా మామూలుగా మారింది. దీంతో గత కొద్ది నెలలుగా కవిత జైలు జీవితాన్ని గడుపుతూ వస్తున్నారు. తాజాగా కవిత తరపున లాయర్లు కీలకమైన అంశాన్ని బెయిల్ పిటిషన్‌లో పొందుపరుస్తూ డిఫాల్ట్ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. నిర్దేశిత 60 రోజుల గడువులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందంటూ కవిత తరపు న్యాయవాదులు కోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌ను విచారించిన ఢిల్లీ కోర్టు మరోసారి వాయిదా వేసింది. దీంతో మరికొంత కాలం కవిత జైలులోనే ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.

# ఉన్నత పాఠశాలలో శిక్ష సప్తాహ కార్యక్రమం

**- పాఠశాలలో టిఎల్ఎం పరిశీలిస్తున్న ఎంఈఓ నీలకంఠం**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై22:** టిఎల్ఎం ఉపయోగించుకొని కనీస సామర్థ్యాలు సాధన చేసి తగిన ఫలితాలు రాబట్టాలని మండల విద్యాధికారి నీలకంఠం సూచించారు.జాతీయ విద్యావిధానం ప్రారంభించి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్ష సప్తాహ కార్యక్రమం లో భాగముగా నేడు నాగ్సానిపల్లి, గాంధారి పల్లి,యూసుఫ్ పేట, ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికంగా అందుబాటులో ఉన్న సామాగ్రిని ఉపయోగించి అన్ని సబ్జెక్టుల్లో టిఎల్ఎం తయారు చేసి ప్రదర్శించి విద్యార్థులకు వివరించాలన్నారు. టిఎల్ఎం లను ఉపయోగించుకొని తరగతి వారిగా కనీస సామర్థ్యాలు సాధించి మెరుగైన ఫలితాలు పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు నజీరుద్దీన్, అశోక్ కుమార్,సిద్దేశ్వర్, ముజీబ్,రేఖ, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుభీమా నమోదుకు అవకాశం



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై22:** పాపన్నపేట మండలంలో రైతు బీమా నమోదు చేసుకొవా డానికి 2024 సంవత్సరానికి 28 జూన్ వరకు కొత్తగా వచ్చిన పట్టా పాస్ బుక్ దారులు, డిజిటల్ సంతకం అయినా పట్టాదారులు తమ పాసుబుక్ జిరాక్స్ లను,ఆధార్ కార్డులను, నామిని ఆధార్ కార్డు లను జతచేసి అప్లికేషన్ ఫామ్ నింపి సంబంధిత వ్యవసాయ విస్తారణధికారికి ఇచ్చి నమోదు చేయించుకోగలరని మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ తెలిపారు.దీనికి గాను 18 నుండి 59 సంవత్సరాల రైతులు మాత్రమే అర్హులని,ఆగస్టు 5 వ తేదీ వరకు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. కావున రైతులు అధికారులను సంప్రదించి రైతు బీమా నమోదు ప్రక్రియ చేయించుకోగలరని అన్నారు.ఇది 2024 ఆగస్టు 14 నుండి 2025 ఆగస్టు 13 వరకు వర్తిస్తుందని అయన తెలిపారు.సుమారు 40 దరఖాస్తులు వచ్చాయని అన్నారు.

# డిక్లరేషన్ హామీలను నెరవేర్చండి



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై22:** కామారెడ్డి బీసీ డిక్లరేషన్, స్థానిక సంస్థలో 42 శాతం రిజర్వేషన్లు,ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని భాజపా మండల అధ్యక్షుడు బికొండ రాములు పేర్కొన్నారు. భాజపా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సోమవారం పాపన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో లక్ష్మణ్ బాబుకి వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా నాయకులు చంద్రన్న,బొక్కల భాగేష్,వడ్ల బాగేష్,మల్లేష్,విట్టల్ యువ మోర్చా నాయకులు రాజ్ కుమార్,ప్రవీణ్,శివాజీ,గోపాల్, విష్ణులు పాల్గొన్నారు.ం

# దాశరథిపై కవి సమ్మేళనంలో “బొమ్మిడి”కి ఘన సన్మానం

**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై22:** జిల్లా కేంద్రం మహబూబాబాద్ లో దాశరథి జయంతి వేడుకలు పురస్కరించుకొని తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో నెల్లికుదురు మండలం శ్రీరామగిరి గ్రామానికి చెందిన కవి రచయిత బొమ్మిడి వినోద్ రెడ్డికి ఘన సన్మానం అందుకున్నారు.దాశరథి కృష్ణమాచార్యుల పై స్వీయ రచన చేసి సమ్మేళనంలో ఆలపించి సభికులను ఆనందింప చేసినందుకు మెమెంటో, శాలువాలతో మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న,తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ, అక్షర సేద్య సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు కస్తూరి పులేందర్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు చేతుల మీదుగా సత్కారం చేసి అభినందించారు.



# తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్(టీజేఏ-ఎన్యుజే) నూతన జిల్లా కమిటీ ఎంపిక

**- జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్ నియామకం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై22:** తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ బుద్ధ భవన్ లో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కదిరి వెంకటరమణ రావు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేంద్రనాథ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ-ఎన్.యుజే) నూతన జిల్లా కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్య దర్శులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల, శ్రేయస్సు కోసం నిరంతరం పని చేస్తూ,సంఘాన్ని జిల్లాలో బలోపేతం చేయాలని సూచించారు.జర్నలిస్టులుగా అర్హత ఉన్న ప్రతి వ్యక్తికి హెల్త్ కార్డులు,అక్రిడేషన్ కార్డులు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేసే విధంగా సంఘం నిరంతరం జర్నలిస్టుల హక్కుల కోసం కృషి చేయాలన్నారు.నిజాన్ని నిర్భ యంగా రాసే జర్నలిస్టులకు, సమాజంలో ఎలాంటి అవంతరాలు ఎదురైతే,వాటిని పరిష్కరించే దిశలో సంఘ నాయకులు పనిచేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అనంతరం నూతన మహబూబాబాద్ జిల్లా కమిటీని ఎంపిక చేయడం జరిగింది.తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా పంతం సురేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా



మేకరబోయిన నాగేశ్వర్, ఉపాధ్యక్షులుగా గాడిపల్లి సందీప్,సహాయ కార్యదర్శిగా పల్లె దేవేందర్, కోశాధికారిగా చెలిమెల్ల గణేష్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా,చౌడారపు శ్రీనివాస్, అనంతుల రామయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాళ్లపల్లి మల్లేష్, గుగులోతు రమేష్, బూరుగు శ్రీకాంత్,గాదె కృష్ణ, మహమ్మద్ అదిల్ అన్వర్ లను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్ మాట్లాడుతూ...జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పనిచేస్తామన్నారు.

# వికాస తరంగిని ఆధ్వర్యంలో వ్యాస రచన డ్రాయింగ్ పోటీలు

**- చిన జీయర్ స్వామి వారి పిలుపుతో విద్యార్థులకు పోటీ పరీక్షలు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై22:** నర్సంపేట లోని జిల్లా పరిషత్ పాఠశాలలో శ్రీశ్రీశ్రీ పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి ఆదేశాను సారం ఏర్పాటు చేసిన వికాస తరంగిని నర్సంపేట శాఖ వరంగల్ జిల్లా ప్రజ్ఞ,సంస్కార విభాగ మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి సమక్షంలో వ్యాస రచన,డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. మండలంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ఇట్టి పోటీలు నిర్వహిస్తున్నారు.విద్యార్థిని విద్యార్థులు 8,9,10 తరగతులు వారు పోటీల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు,తెలుగు పండితులు శ్రీ కృష్ణా రావు మాట్లాడుతూ...ఆన్లైన్,ఆఫ్ లైన్ లో జరిగే వ్యస రచన,టైటిల్స్ 1.మాతృభూమి కి కృతజ్ఞతలు,2.దేశ సంరక్షణ దళాలకు



కృతజ్ఞత,3.పరాయి పాలన నుండి భారతావని సంకెళ్ళు తెంచి స్వాతంత్రము ఇచ్చిన సమరయోధులకు కృతజ్ఞత వంటి వాటి పై వ్యాసరచనలో విద్యార్థులచే కార్యక్రమం నిజర్వహించారు.విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని వ్రాశారు.విటి కార్యదర్శి రంగనాధ స్వామి న్యాయవాది ఇంకో విభాగంలో డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ఈ పోటీల పేపర్స్ వికాస తరంగిని నర్సంపేట,వరంగల్ బాధ్యులకు పంపాలని ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికీ ప్రథమ నగదు రూ.6000, ద్వితీయ రూ.3000,రూ.బహుమతులు ముగ్గురు చొప్పున ఆరుగురికి 2 విభాగల్లో ప్రశంషా పత్రము వచ్చే ఆగస్ట్ 15న బహుమతుల ప్రధానం కలెక్టర్ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి వారి చేతుల మీదుగా శంషాబాద్ ముచింతల్ జీయర్ మటములో విజేతలకు అందజేస్తారని ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సెకండరి బాలుర పాఠశాల వేదికగా ప్రధానోపాధ్యాయులు మరియు కే. సారయ్య మాట్లాడుతూ...విద్యార్థుల్లో చదువుతో పాటు క్రమశిక్షణకై ఆధ్యాత్మిక భావాలు ప్రతి పౌరుడు ప్రాంతాల వారిగా భారతవనికి సైను కుల్లా ఉండాలని ఇట్టి వికాస తరంగిని ప్రజ్ఞ సంస్కార విభాగం వల్ల వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని నిర్వాహకులకు అభినందనలు చెప్పారు.ఈ కార్యక్రమంలో అధ్యాపాక బృందం బిక్షపతి,శిరీష, కావ్య,ఉమా మహేశ్వర్ విటి మహిళలు రేణుక,త్రివేణి, శ్రీధర్,రాజశేఖర్ పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో జరుగుతున్న అవినీతిపై విచారణ చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జెడ్పిటిసి మంగళపెల్లి శ్రీనివాస్**



**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై22:** తొర్రూర్ మున్సిపాలిటీ ఆరో వార్డు పరిధిలో గత ప్రభుత్వం 163 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేసి ఎవరి స్థలంలో వారే నిర్మించుకునే విధంగా అప్పటి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వగా మున్సిపాలిటీ ఆరో వార్డులో మొత్తం నిరుపేద దళిత కుటుంబాలకు చెందిన అమాయక ప్రజలలను ఆసరా చేసుకొని కాంట్రాక్టర్లు రాజకీయ నాయకుల అండ చూసుకొని సిమెంటు రేటు ఐరన్ రేటు కూలీల రేటు పెరిగిందని ప్రభుత్వం ఇచ్చే నిధులతో ఇండ్లు పూర్తి కావు అని ప్రజలను కాంట్రాక్టర్లు మాయమాటలతో వారిని బోల్తా కొట్టి ఒక్కొక్కరి దగ్గర లక్ష రూపాయల నుంచి రెండు లక్షల వరకు వసూలు చేసి ఇంకా అసంపూర్తిగానే వదిలేసిన ఇండ్లు చాలానే ఉన్నాయి అని తొర్రూర్ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై విచారణ చేయబట్టి కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని దళితులకు వెంటనే న్యాయం చేయాలని కోరుతు వినతి పత్రం ఇవ్వగా కలెక్టర్ స్పందించి వెంటనే వాటిపై విచారణ చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సీతారాములు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమండ్ల ప్రదీప్ రెడ్డి మాజీ ఎంపిటిసి మంగళపల్లి ఆశయ్య మంగళపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# భీముని పాదం పర్యటకులు జాగ్రత్తలు తీసుకోవాలి

**తొలి అక్షరం/పెద్ద గూడూరు,జూలై22:** విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా భీముని పాదం జలపాతం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సహాయక చర్యలు చేపట్టిన గూడూరు ఎస్సై సిహెచ్ నగేష్.సీతానగరం శివారు కొమ్ములవంచ అటవీ ప్రాంతంలో ఉన్న భీముని పాదం జలపాతం ప్రకృతి స్వయంగాలతో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షంతో ఎత్తు పై నుండి పరవళ్ళు తొక్కుతూ జాలువారుతున్న భీముని పాదం జలపాతం పర్యటకులను కనువిందును కలిగిస్తుంది ఈ ప్రకృతి సోయగాలను చూడడానికి పర్యటకులు వివిధ జిల్లాల నుండి బారులు తీరుతున్నారు.ఈ ప్రకృతి రమణీయతను చూసి పర్యటనలు వన ప్రేమికులు మంత్రముగ్ధులు అవుతున్నారు భీముని పాదం జలపాతాన్ని చూడడానికి వస్తున్న పర్యటకులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జలపాతం వద్ద వరద ఉధృతి ఎక్కువగా ఉండటంతో లోపట దిగకుండా తాడును కట్టి ఎయిర్ ట్యూబును, పోలీస్ డిపార్ట్మెంట్ నుండి రిస్క్ టీం ప్రొటెక్షన్ గా అందుబాటులో ఉంచి, తగు చర్యలు చేపట్టిన లిగూడూరు ఎస్సై సిహెచ్ నగేష్.జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం పరవాళ్ళు తొక్కతున్న భీముని పాదం జలపాతం.జలపాతంనికి సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉండటంతో స్వయంగా తానే సహాయక చర్యలు చేపట్టడం జరిగింది.



# బదిలీతో వెళ్తున్న అధికారికి సన్మానం చేసిన మాజీ ఎంపీటీసీ

**- గ్రామ ప్రజలు సహాయ సహకారం వెల్లకట్టలేనిది కార్యదర్శి మురళి**



**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై22:** పెద్దవంగర మండలం లోని గ్రామసచివాలయం లో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం లో మురళి మాట్లాడుతూ..వడ్డెకొత్తపల్లి, బొత్తల తండా, బీమ్ల నాయక్ తండా ప్రజలు అందరి ఆదరాభిమానాలతో నేను మీ గ్రామంలో ఐదేండ్ల పాటు విజయవంతంగా పని చేయగలిగాను.కానీ వృత్తి ధర్మంలో భాగంగా నేను ఎర్రబెల్లిగూడెం కు ట్రాన్స్ఫర్ కావడమైనది.ఈ ఐదేండ్ల పాటు గ్రామస్థులు అందించిన సహకారం వెల కట్టలేనిది,మరువలేనిది.మాజీ సర్పంచ్ ప్రవీణ్ రావు.మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్.మాజీ ఎంపీటీసీ ఝాన్సీ ,మాజీ వార్డు సభ్యులు, మాజీ కోఆప్షన్ మెంబర్లు, గ్రామ స్థాయి అధికారులైన వారి అశేష కృషి మూలంగా ఏ ఆటంకాలు లేకుండా గ్రామ పాలన కొనసాగింది ముఖ్యంగా గ్రామ పంచాయతీ సిబ్బంది పని తీరు అద్భుతంగా చేసారని గ్రామ పెద్దలు, యువజన సంఘాల నాయకులు, ప్రజలు నాకు అందించిన తోడ్పాటు.నాకు ఉద్యోగ ఓనమాలు నేర్పిన వడ్డేకొత్తపల్లి ని నేను ఎన్నటికీ మరిచిపోలేను. నేను ఈ రోజు వడ్డేకొత్తపల్లిని వీడుతున్న సందర్భంగా నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున ధన్యవాదాలు, తెలియజేస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ సాయిని ఝాన్సీ.డాక్టర్ రాజ్ కుమార్.అంగన్వాడీ టీచర్స్ సుకన్య. కారోబార్ పరశురామ్. ఆశవర్కర్స్ రజిత. హేమలత. ఫీల్డ్ అసిస్టెంట్ హరీష్. సి ఎ నిర్మల. గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముద్ర లోన్ ఇచ్చేలా బ్యాంకు మేనేజర్‌పై చర్యలు చేపట్టాలి



**తొలి అక్షరం/చెన్నారావుపేట,జూలై22:** సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఉమ్మడి వరంగల్ జిల్లా నియోజకవర్గాల అసెంబ్లీ ఇన్చార్జి ,కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కూససుదర్శన్ చెన్నారావుపేట మండలం జల్లి గ్రామానికి చెందిన పౌల్ట్రీ ఫార్మ్, డైరీ ఫామ్ నిర్వహిస్తున్న నిర్వాకుడు కాటా కుమారస్వామికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన ముద్ర లోన్ లేదా పీఎం ఈఏసి కిసాన్ క్రెడిట్ లాంటి పథకాలలో ఏదో ఒకటి లోను ఇచ్చేలా చెన్నారావుపేట బ్యాంకు మేనేజర్ పై చర్యలు చేపట్టి ఆయన నాటుకోళ్లను మరియు ఆవులను దూడలను కాపాడాలని వరంగల్ జిల్లా నియోజకవర్గాల ఇన్చార్జి కాంగ్రెస్ నాయకుడు కూస సుదర్శన్ పటేల్ కోరారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నాటు కోళ్లు మరియు ఆవులు వాటి దూడలు తడుస్తూ మూగజీవాలు బలైపోతున్నాయి. కావున మానవతా దృక్పథంతో నైనా అన్ని అర్హతలు కలిగిన కాట కుమారస్వామికి లోను మంజూరు చేసి మూగజీవాలను కాపాడాలని బ్యాంక్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ప్రభుత్వ అధికారులు స్పందించి అతనికి లోను మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే జిల్లా కలెక్టర్ మరియు బ్యాంక్ జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేస్తామని, బ్యాంకు ముందు సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం చెన్నారావుపేట మండల అధ్యక్షుడు గోపు శ్రీనివాసరెడ్డి ,ప్రధాన కార్యదర్శి బోల్లపల్లి మల్ల స్వామి,వరంగల్ యూత్ కన్వీనర్ సాధ బోయిన రాజు ,వర్ధన్నపేట ఇన్చార్జి మల్లెపాక నాగరాజు ,జిల్లా ఉపాధ్యక్షులు మల్లాడి వీరారెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి జాటోత్ యాకూబ్ ,మండల గౌరవ అధ్యక్షులు గూగుల్ లోతు అమృ నాయక్, యూత్ మండల అధ్యక్షులు రాము, ప్రధాన కార్యదర్శి చెలుకలపల్లి రాజు, దుగ్గొండి మండల అధ్యక్షులు అమరేందర్‌లు పాల్గొన్నారు.

# జనం మదిలో ప్రజా సేవకులు పింగళి వేంకటేశ్వర రావు







**పీవీ రావు కు జన్మదిన కానుకగా అమృతం లాంటి మూలికా చూర్ణం అందిస్తున్న డాక్టర్ పి.సైదులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై22:** ప్రజాసేవ చేయాలనే తపన ఉన్నవారికి అధికార పదవులు ఉన్న లేకున్నా సేవ చేయాలనే తపన ఉంటే చాలు అలాంటివారు జనం మదిలో చిరకాలం ఉంటారనే మాటకు పింగళి వేంకటేశ్వర రావు నిదర్శనం. సోమవారం వరంగల్ క్లబ్ లో ఫెడరేషన్ అఫ్ ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్స్ అఫ్ ఇండియా జాతీయ అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.పింగళి వెంకటేశ్వర రావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని వరంగల్ క్లబ్‌లో ప్రతి రోజు షటిల్ బాడ్మింటన్ ఆడే సభ్యులు డాక్టర్. రమేష్ కుమార్, నాగకిషన్, చిల్పూరి రాజేందర్,బండారి కుమార్, శ్రీనివాస రావు,సంజీవ రావు, ఆయుర్వేద అనువంశిక వైదులు పి.సైదులు, నవీన్ ల సమక్షంలో కేక్ కట్ చేయించి సన్మానించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు సభ్యులందరికి కృత్ఞతలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ...తన ఆరోగ్యానికి మోకాలికి మూడు సార్లు ఆపరేషన్ జరిగిన పదిహేను సంవత్సరాల తర్వాత మళ్ళీ షటిల్ ఆడటానికి ప్రధాన కారణం ఆయుర్వేద అనువంశిక వైదులు పి.సైదులు ఇచ్చిన మందులు సక్రమంగా వాడడమే అని కొనియాడారు.వారి ప్రేరణతో చాలా మంది సభ్యులు ఆయుర్వేద అనువంశిక వైదులు పి.సైదులు వద్ద వాడుతున్నారని తెలిపారు.68 సంవత్సరాలు నిండిన తను గ్యాస్ వినియోగదారులకు సేవ చేయడమే కాక,మీరా సంగీత మండలి వ్యవస్థాపక అధ్యక్షుడుగా,లక్ష్మీ గణపతి సేవా సంఘం,వ్యవస్థాపక అధ్యక్షులుగా గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తుననీ సేవలందిస్తున్ననని అన్నారు.ఆంద్ర ప్రదేశ్ గ్యాస్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా 22 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం తనను గ్యాస్ డీలర్ల జాతీయ అధ్యక్షునిగా ఎన్నిక,గత 8 సంవత్సరాలుగా ఒక వరంగల్ వాస్తవ్యుడు జాతీయ అధ్యక్షునిగా ఎన్నికవడం జరిగిందని అన్నారు. పుట్టినిరోజు సందర్భంగా క్లబ్ సభ్యులు,చమురు కంపెనీల అధికారులు శుభాకాంక్షలు అందజేశారు. వారు వాడిన ఆయుర్వేద మందులు అందరికి తెలియపర్చినందులకు ఆయుర్వేదిక్ అనువంశిక వైదులు పి.సైదులు కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సంద్భంగా ఆయుర్వేదిక్ అనువంశిక వైదులు పి.సైదులు మాట్లాడుతూ..పీవీ రావు జన్మదిన వేడుకలు పురస్కరించుకొని 25 రకాల మూలికలతోఅమృత సంజీవని చూర్ణం రోగనిరోధక శక్తి కోసం తయారు చేసి కానుకగా ఇవ్వడం జరిగిందనీ తెలిపారు.ఇదే విధంగా వరంగల్ క్లబ్ లో జరగబోవు సభ్యుల జన్మదిన వేడుకలకు ఇలానే కానుకగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



# PV Rao is a public servant in the minds of the people







**Dr.P.Saidulu provided herbal powder as a special birthday gift to P. V. Rao**

**Tholi aksharam/state representative (P.Saidulu),July22:** Pingali Venkateswara Rao is the proof of the saying that those who have the desire to serve the public whether they have positions or not, if they have the desire to serve, such people will remain forever in the minds of people for a long time. Pingali Venkateswara Rao, the national president of Federation of LPG Distributors of India, Pingali Venkateswara Rao was celebrated on his birthday in a grand manner at Warangal Club on Monday on the occasion of Pingali Venkateswara Rao%µ%s birthday, the members Dr.Ramesh Kumar, Nagakishan, Chilpuri Rajender,Bandari Kumar,Srinivasa Rao,Sanjeeva Rao, who play shuttle badminton every day at Warangal Club and club staff Naveen, Raju. All of them collectively felicitated PVRAO. It was also attended by Ayurvedic Anuvamshik Doctor P. Saidul Venkateswara Rao thanked all the members for concern and love extended. Later he said...he praised that the main reason for playing shuttle after fifteen years of three knee operations for his health was the proper use of medicines given by Ayurvedic Anuvamshik Doctor P. Saidul. He said that many members are using Ayurvedic Anuva mshik Veidus P. Saidul with their inspiration. Having completed 68 years, he not only served the gas consumers but also served as the founder president of Meera Sangeet Mandal, Lakshmi Ganapati Seva Sangam, founder president for the past 45 years. His 22 years of experience as the president of Andhra Pradesh Gas Dealers Association led him to be elected as the National President of Gas Dealers for the last 8 years. He said that a Warangal native has been elected as the National President.On the occasion of the birthday, the members of the club and the officials of the oil companies gave greetings. Ayurvedic Anuvamsika Doctor thanked P. Saidu for informing everyone about the Ayurvedic medicines they used.On this occasion, Ayurvedic Anuvamsika doctor P. Saidulu said Amrita Sanjeevani Churnam is for immunity He said that it was prepared and given as a gift. Similarly, he said that similar gifts will be given for the birthday celebrations of the members to be held in Warangal Club.




# రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనం

**- మండల కాంగ్రెస్ నాయకులు గుండ్ల యాకయ్య**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై22:** రైతు సంక్షేమమే ధ్యేయంగా ఏకకాలంలో రుణమాఫీ సంక్షేమ పాలన అందిస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని మండల కాంగ్రెస్ గుండ్ల యాకయ్య సోమవారం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహెూపేతమైన నిర్ణయం పట్ల రైతుల ముకాల్లో ఆనందం వెల్లి విరుస్తుందని, ఏకకాలంలో రుణమాఫీ చేయడం దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనమని ఆయన కొనియాడారు. రైతుల రుణమాఫీ తో గ్రామాలలో రైతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మహబూబాద్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ప్రజా సేవకులు డాక్టర్ మురళి నాయక్ రైతులకు చేసిన మేలు ఎప్పటికీ మర్చిపోమని రుణపడి ఉంటామని అన్నారు.

# ఐకేపీ వివోఎ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**తొలి అక్షరం/జడ్చర్ల టౌన్,జూలై22:** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఐకేపీ వివోఎ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎదుట నిరసన వ్యక్తం చేశారు, అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఐకెపివిఓఏ లు సెర్ఫ్ సంస్థలో తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు.వారికి కనీస వేతనం గాని నిర్ణయించబడలేదు గ్రేడింగ్ పద్ధతిలో ఉన్నటువంటి 58 జీవోను రద్దు చేయాలని ఐడెంటి కార్డులు ఇవ్వాలని బీమా సౌకర్యం 10 లక్షలు నిర్ణయించాలని హెల్త్ కార్డు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ప్రతి గ్రామ సంఘానికి ల్యాబ్ ట్యాప్ ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని ఇవ్వాలని కోరుతున్నాము ఇట్టి వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో గారికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు వసియా బేగం మంజుల రమాదేవి కవిత సుశీల భాగ్యమ్మ లీలావతి రమేష్ ఆంజనేయులు భీమయ్య శ్రీనివాస్ వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానుకోటలో దాశరథిపై కవి సమ్మేళనం

**- కవి సోమ నరసయ్యకు ఘన సన్మానం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై22:** జిల్లా కేంద్రం మహబూబాబాద్‌లో దాశరథి జయంతి వేడుకలు పురస్కరించుకొని తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కవి సమ్మేళనం లో ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ కవి పంజాల సోమనర్సయ్య గౌడ్ ఘన సన్మానం పొందారు.దాశరథి కృష్ణమాచార్యుల పై స్వీయ రచన చేసి సమ్మేళనంలో ఆలపించి సభికులను ఆనందింప చేసినందుకు మెమెంటో, శాలువాలతో మానుకోట మున్సిపల్ వైస్ చైర్మన్ మారినేని వెంకన్న,తెలంగాణ రచయితల వేదిక జిల్లా అధ్యక్షులు గుర్రపు సత్యనారాయణ, అక్షర సేద్య సాహితీ సేవా సంస్థ అధ్యక్షులు కస్తూరి పులేందర్, తెలంగాణ సామాజిక రచయితల సంఘం అధ్యక్షులు ఇమ్మడి రాంబాబు చేతుల మీదుగా సత్కారం చేసి అభినందించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

**తొలి అక్షరం/కోరుట్ల, జులై 22:** కోరుట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండల మరియు కోరుట్ల పట్టణానికి చెందిన 7,12,000 ఏడు లక్షల పన్నెండు వేలా రూపాయల విలువగల 28 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.ఈ కార్యక్ర్ మంలో వారితోపాటు మండల నాయకులు, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

**- సానిటేషన్ తదితర అంశాలపై అధికారులు నిబద్ధతతో పనిచేయాలి: ఎంపీడీఓ వేణుమాధవ్**



**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై22:** వర్షాకాలం నేపథ్యంలో గ్రామస్థాయి ప్లాన్ ప్రకారం అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని సోమవారం మండల కేంద్రం లోని ఎంపీడీఓ కార్యాలయం లో ఏర్పాటు చేసిన సమావేశం లో ఐకేపీ ఏపీఎం ఎంఎల్ఎచ్ పి లు ఆశవర్కర్స్ పంచాయతీ కార్యదర్శి లు సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎంపీడీఓ వేణుమాధవ్ మాట్లాడుతూ గత వారం రోజుల నుండి మండలం లోని గ్రామలలో కురుస్తున్న వర్షాల కారణంగా వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు ప్రణాళిక యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండల ప్రత్యేక అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో ప్రజలకు వర్షాకాలం నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేటాయించుకున్న లక్ష్యాల ప్రకారం యాక్షన్ ప్లాన్ ద్వారా ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాలలో ప్రతిరోజు ఇంటింటి పరిశుభ్రత సానిటేషన్, బ్లీచింగ్ పౌడర్, సైడ్ డ్రైన్స్ ఆయిల్ బాల్స్, తడి చెత్త పొడి చెత్త సేకరణ, పిచ్చిమొక్కల తొలగింపు, ప్రతి మంగళ, శుక్రవారం పరిశుభ్రత రోజు ద్వారా ఇంట్లో ఉన్న పాత వస్తువుల ద్వారా వచ్చే ఆనారోగ్య సమస్యల గురించి అవగాహన కల్పించి నివారణకు చర్యలకు సిద్ధమైందనీ, వైద్య ఆరోగ్యశాఖ ద్వారా ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృశ్య సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ తదితర వ్యాధులు ప్రబలకుండా క్షేత్రస్థాయిలో ఆరోగ్య కార్యకర్తలు ఏఎన్ఎం, ఆశల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సూచిస్తూ వ్యక్తిగత శుభ్రత పాటించే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ పై డే



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై 22:** జాతీయ పై డే, విద్యార్థులచే పై ఆకారంలో ప్రదర్శన మరియు శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ జిల్లా అకాడమీ మానిటరింగ్ ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కల్వల లో నిర్వహించిన, పై డే కార్యక్రమాన్ని విద్యార్థులచే ' పై ' ఆకారంలో ప్రదర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ పై ప్రాముఖ్యతను వివరిస్తూ విద్యార్థుల్లో గణితం పట్ల ఈ కార్యక్రమాల ద్వారా ఆసక్తి నెలకొంటుందని పేర్కొన్నారు.గణితంలో అత్యంత ప్రాముఖ్యమైనది పై గణాపరిమాణం,వృత్త వైశాల్యం కనుక్కోవడం, పై యొక్క ప్రాముఖ్యత అని తెలియజేసినారు. కాగా జిల్లా విద్యాశాఖ నుండి ఏ ఎం ఓ ఆజాద్ చంద్రశేఖర్ శిక్షా సప్తాహ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా టిఎల్ఎం విద్యార్థులు తయారుచేసిన మెటీరియల్ను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఆర్.ఏకాంబరం,టి.సదానందం, ఎం.యాకాంబరం, సత్యనారాయణ, నాగేందర్,బాలశౌ రెడ్డి,రాజేంద్ర చారి,ఆర్ బిక్షపతి,పి.డి కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

**తొలి అక్షరం/కేసముద్రం,జూలై22:** కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన పుట్ట లావణ్య- సుధాకర్ ల కూతుర్లు చిన్నారి తేజశ్రీ చిన్నారి ఉషశ్రీ ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక లో పాల్గొని ఆశీర్వదించిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం నూతన వస్త్రాలు బహుకరించి ఆ దేవుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని చిన్నారునలను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిక్షపతి, పుట్ట ప్రభాకర్,పసునూరి ఉపేందర్,పుట్ట యాదగిరి,మునిగే ప్రదీప్, జినుకల శ్రావణ్, శీలం మహేష్, కొండేటి కళాధర్,పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- మహిళా శక్తిని మరింత బలోపేతం చేయడమే కాంగ్రెస్ ధ్యేయం**
**- మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్**



**తొలి అక్షరం/కేసముద్రం,జూలై22:** కేసముద్రం మండలంలో మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ వివిధ కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. మొదటగా కేసముద్రం వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో రుణమాఫీ అయిన రైతులకు మళ్లీ తిరిగి నూతన రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రుణాలు మాఫీ చేసి తిరిగి వ్యవసాయ పెట్టుబడులకు కొత్త రుణాలను సోమవారం తిరిగి ఇవ్వడం మొదలు పెట్టడం జరిగింది, ఇది రైతు ప్రభుత్వం మా ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేసి రైతుల గుండెల్లో స్థిరస్థాయిగా కాంగ్రెస్ పార్టీ ఉండే విధంగా చేసినాడు. తదనంతరం ఎంపీడీవో ఆఫీసులో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి, కేసముద్రం, ఇనుగుర్తి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. కేసముద్రం రైతు వేదిక లో కేసముద్రం మండల సాధికారత మండల సమాఖ్య 19వ వార్షిక సమావేశానికి మహబూబాబాద్ శాసనసభ్యులు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది అనడం అతిశయోక్తి కాదు ఎందుకంటే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఫ్రీగా ప్రయాణించే సౌకర్యం మహాలక్ష్మి పథకం ద్వారా కల్పించడం జరిగింది, 200 కరెంటు బిల్లు ఉచిత కరెంటును గృహలక్ష్మి పథకం ద్వారా కల్పించడం జరిగింది, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ను ఇవ్వడం జరుగుతా ఉంది. అదేవిధంగా డ్వాక్రా గ్రూపుల సభ్యురాలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సభ్యురాలు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ను కల్పించడం జరిగింది. అదేవిధంగా సభ్యురాలు మరణించినట్లయితే బ్యాంకు నుండి తీసుకున్న లోనులో వారు చెల్లించని వాటా ధనం మొత్తం మాఫీ చేసే విధంగా నిర్ణయించడం జరిగింది. మహిళా శక్తి పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక రుణాలను ఇచ్చి పిండి మిల్లులు, కారం మిల్లులు, పాడి గేదెలను, జనరల్ స్టోర్ లను ఏర్పాటు చేసుకుని వ్యాపారం ద్వారా లాభాలు గడించి ఆర్థికంగా పురోభివృద్ధి చెందడానికి చేయూత ఇవ్వడం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టి మహిళాభివృద్ధే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుంది అందరూ ఆర్థికంగా బలపడాలని ఈ సందర్భంగా కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క, మెహబూబా శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురున్ నాయక్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినారు. ఈ కార్యక్రమంలో దీకొండ వెంకన్న కేసముద్రం సింగల్ విండో చైర్మన్ , అంబటి మహేందర్ రెడ్డిసింగిల్ విండో వైస్ చైర్మన్, డిసిసిబి మేనేజర్ సింధు, సీఈఓ వెంకటాచలం, అల్లం నాగేశ్వరరావు ధనసరి సింగిల్ విండో వైస్ చైర్మన్, డిఆర్డిఏ ఏపీడి జయశ్రీ, డిపిఎం శ్రీనివాస్, రాజు, ఆర్ ఎం మధుసూదన్, ఏపీఎం రాజ్వీర్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ గుగులోతు. దసురు నాయక్, బండారు దయాకర్, పాల్గొన్నారు.



# హై స్కూల్ బిల్డింగుల కోసం రూ.7 లక్షలు

**- మిడ్ డే మీల్స్ పై హెచ్ ఎం కు,ఏజెన్సీ కి మందలింపు**
**- త్వరలో ఒకే చోట మండల ఆఫీసులు**
**- ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై22:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో అర్ధాంతరంగా నిలిచిపోయిన బిల్డింగు నిర్మాణ పనులకు తన డెవలప్మెంట్ నిధుల నుంచి రూ.7 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్. మురళి నాయక్ తెలిపారు. ఇనుగుర్తిలో ఎమ్మెల్యే సోమవారం పాఠశాలను సందర్శించి పరిశీలించి సమస్యలపై ఆరా తీశారు. తరగతి గదులు పైకప్పు పెచ్చులు ఊడీ పడుతుం డడంతో భయాందోళనతో పాఠశాల మూల్యాంకనాలు జరుగుతున్నాయి అని ప్రధానోపాధ్యాయురాలు ఎమ్మెల్యే కు తెలియజేయడం జరిగింది. అదే విధంగా ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ కొత్త భవనాన్ని కూడా పరిశీలిస్తున్న క్రమంలో మధ్యలో ఆగిపోవడం కారణం ఏంటి అని డి. ఈ. వరుణ్ తో చరవాణిలో మాట్లాడగా నిధులు కావాలి అని అడగగా వెంటనే ఎమ్మెల్యే తన స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా 7 లక్షల రూపాయలను ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.త్వరగా కొత్త భవనాన్ని పూర్తి చేయండి అని డిఈ వరుణ్ తో అన్నారు. అదే విధంగా శిథిలావస్థలో ఉన్నటువంటి బాత్రూంలను కూడా పునర్నిర్మాణం చేపిస్తానని అన్నారు. పాఠశాలకు కావలసిన వసతులు అన్ని ఏర్పాటు చేస్తానని విద్యార్థులతో మాట్లాడారు. హిందీ, పిఈటి,టీచర్లను వెంటనే అపాయింట్మెంట్ చేయాలని డీఈవోతో చరవాణిలో మాట్లాడడం జరిగింది. పదవ తరగతి ప్రవేశ పరీక్షలో 10/10 జిపిఏ పాయింట్లు ఎంత మంది విద్యార్థులకు వస్తే అంత మంది విద్యార్థులకు మంచి బహుమతి ఇస్తానని విద్యార్థుల ముందు హామీ ఇవ్వడం జరిగినది. విద్యార్థులు భవిష్యత్తులో మీ లక్ష్యం ఏంటిదని విద్యార్థులకు గుర్తు చేయడం జరిగింది.**మిడ్ డే మీల్స్ తీరుపై హెచ్ ఎం, ఏజెన్సీ కి మందలింపు.**పాఠశాలలో మధ్యాహ్న భోజనశాలను ఎమ్మెల్యే సందర్శించారు. మిడ్ డే మిల్స్ పరిశీలించి నాణ్యతగా లేదని ఇంకోసారి పునరావృతం కావద్దని హెచ్ఎం రూపారానితోపాటు వంట ఏజెన్సీ ని హెచ్చరించారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇనుగుర్తి మండల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇనుగుర్తి మండలం కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రేడ్డి దృష్టికి తీసుకొని వెళ్లి కార్యాలయాలు ఏర్పాటు చేసుకునే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఉన్నదని అని అన్నారు. తప్పకుండా ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూరెల్లి సతీష్, రాజేందర్ రెడ్డి, బైరు అశోక్ గౌడ్,తమ్మడపల్లి రజని కుమార్,మామిడి జనార్ధన్, ఒర్రే కవిత, మంకాళి యాకయ్య, శీలం యాకూబ్ రెడ్డి, జాటోతో రాంజీ, భూక్య బిచ్చనాయక్, నాగలి వెంకన్న, మంకాళి సలీం, గండు అజయ్, కొట్టం చరణ్, చందర్, అంజి, ప్రవీన్, రమేష్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# స్పిన్ అస్త్రానికి థాయ్‌లాండ్ విలవిల.. బంగ్లాదేశ్ లక్ష్యం..?

మహిళల ఆసియా కప్ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్ బౌలర్లు చెలరేగారు. సోమవారం దంబుల్లా స్టేడియంలో థాయ్‌లాండ్ బ్యాటర్లను వణికిస్తూ వికెట్ల వేట కొనసాగించారు.లెగ్ స్పిన్నర్ రబియా ఖాన్(414) తిప్పేయడంతో థాయ్‌లాండ్ జట్టు 96 పరుగులకే పరిమితమైంది. థాయ్ బ్యాటర్లలో నథాయ బుచ్చాథామ్(40) ఒంటరి పోరాటం చేసింది. అమెకు సహకరించేవాళ్లు లేకపోవడంతో ప్రత్యర్థికి తేలికపాటి లక్ష్యాన్ని నిర్దేశించగలిగింది.టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న థాయ్‌లాండ్‌కు ఓపెనర్లు శభారంభమిచ్చారు. నథాయ బుచ్చాథామ్(40) బంగ్లా బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నది. అయితే.. లెగ్ స్పిన్నర్ రబియా ఖాన్ ఎంట్రీతో సీన్ మారిపోయింది. పవర్ ప్లే తర్వాత బంతి అందుకున్న రబియా థాయ్ బ్యాటర్ల పని పట్టింది.

## రెండో టెస్ట్‌లోనూ ఇంగ్లండ్ విజయం..

వెస్టిండీస్‌తో జరుగుతున్న మూడు టెస్టుల సిరీస్‌ను ఇంగ్లండ్ మరో మ్యాచ్ మిగిలుండగానే 2-0తో కైవసం చేసుకుంది. తొలి టెస్టులో ఇన్నింగ్స్ 114 పరుగుల తేడాతో గెలిచిన ఇంగ్లండ్ రెండో టెస్టులోనూ ఘన విజయం సాధించింది.241 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. 385 పరుగుల కొండంత లక్ష్యం ఛేదనలో వెస్టిండీస్ పోరాట పటిమ చూపించకుండానే 143 పరుగులకే ఆలౌటయ్యి.. ప్రత్యర్థి ముందు తలవంచింది.కెప్టెన్ బ్రాత్ వైట్ (47బీ 48 బంతుల్లో, 8 ఫోర్లు), జేసన్ హోల్డర్(37బీ 42 బంతుల్లో, 4 ఫోర్లు, 2 సిక్సర్లు) టాప్ స్కోరర్లు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ (5/41) అయిదు వికెట్లతో సత్తాచాటాడు. క్రిస్ వోక్స్, అట్కిన్సన్ చెరో రెండు వికెట్లు తీశారు.తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 416 పరుగులు సాధించింది. ఒలీ పోప్ (121బీ 167 బంతుల్లో, 15 ఫోర్లు, 1 సిక్సర్) సెంచరీ బాదాడు. డకెట్ (71బీ 59 బంతుల్లో, 14 ఫోర్లు), స్టోక్స్ (69బీ 104 బంతుల్లో, 8 ఫోర్లు) రాణించారు. అల్జారీ జోసెఫ్ మూడు, సీల్స్, కెవిన్, కామెమ్ హోడ్జ్ తలో రెండు వికెట్లు తీశారు. ఇంగ్లండ్‌కు దీటుగా వెస్టిండీస్ మొదటి ఇన్నింగ్స్‌లో 457 పరుగుల భారీ స్కోరు సాధించింది. 41 పరుగుల ఆధిక్యం సాధించింది.హోడ్జ్ (120బీ 171 బంతుల్లో, 19 ఫోర్లు), అథంజె (82బీ 99 బంతుల్లో, 10 ఫోర్లు, 1 సిక్సర్), డసిల్వా (82బీ 122 బంతుల్లో, 10 ఫోర్లు, 3 సిక్సర్లు) సత్తాచాటారు. క్రిస్ వోక్స్ నాలుగు, అట్కిన్సన్, బషీర్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 425 పరుగులు సాధించింది. జో రూట్ (122బి 178 బంతుల్లో, 10 ఫోర్లు), హ్యారీ బ్రూక్ (109బీ 132 బంతుల్లో, 13 ఫోర్లు) శతకాలతో కదంతొక్కారు. భారీ ఛేదనకు దిగిన వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్‌లో పేలవ ప్రదర్శన చేసింది. కాగా, జులై 26 నుంచి ఆఖరి టెస్టు ప్రారంభం కానుంది.

# ముదిరాజులను బిసి ఏలో చేర్చాలి

**- తహశీల్దారుకు వినతి పత్రం అందజేత**
**- ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై22 :** తెలంగాణలో ఉన్న ముదిరాజులను బిసి డి నుంచి బీసీ ఏ లోకి మార్చాలని కోరుతూ సోమవారం నాడు పాపన్నపేట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు గారికి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం ముశెట్టి కిష్టయ్య ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులను బీసీ డి నుండి బీసీ ఏ లోకి మార్చాలని, ముదిరాజ్ కో ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కివెయ్యి కోట్ల నిధులు మంజూరు చేయాలని, తెలంగాణ మత్స్య సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలకమండలి ని నియమించాలని చేపపిల్లల కోసం నిధులు నేరుగా సొసైటీ ఖాతాల్లో జమచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం మండల అధ్యక్షుడు కిరణ్, ముదిరాజ్ సంఘం మండల నాయకులు చంద్రయ్య నాని చామంతుల కిరణ్ భూమేష్ గోపాల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# హాకీకి వీడ్కోలు పలుకుతున్నా.. ఆ పతకంతో నా కల నిజమైంది




భారత పురుషుల హాకీ జట్టు గోల్ కోపర్ పీఆర్ శ్రీజేష్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. ప్యారిస్ ఒలింపిక్స్(2024) తర్వాత హాకీకి వీడ్కోలు పలకనున్నట్టు సోమవారం శ్రీజేష్ వెల్లడించాడు.గోల్ కీపర్‌గా టీమిండియా విజయాల్లో కీలకమైన పాత్ర పోషిస్తూ వస్తున్న అతడు సోషల్ మీడియా వేదికగా తన వీడ్కోలు వార్తను అందరితో పంచుకున్నాడు. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్య పతకంతో మురిసిపోయిన శ్రీజేష్ ప్యారిస్‌లోనూ మెడల్ గెలవాలనే కసితో ఉన్నాడు.'అంతర్జాతీయ హాకీలో ఆఖరి టోర్నీ ఆడుతున్నవేళ నా మనసంతా సంతోషంతో నిండిపోయింది. నిజంగా ఇదొక అద్భుతమైన ప్రయాణం. ఇన్నేండ్లుగా నాపై ప్రేమ కురిపించి, నాకు మద్దతుగా నిలిచిన కుటుంబసభ్యులు, జట్టు సభ్యులు, కోచ్‌లు, అభిమానులు.. అందరికీ ధన్యవాదాలు' అని శ్రీజేష్ తన ఎక్స్ పోస్ట్‌లో రాసుకొచ్చాడు.

## ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్.. రోహిత్‌తో పాటు ఆ స్టార్ ప్లేయర్ గుడ్‌బై!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్‌కు బిగ్ షాక్ తగలనుంది. ఆ జట్టు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ముంబై ఇండియన్స్ వీడనున్నట్లు తెలుస్తోంది.ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు మెగా వేలం జరగనున్న విషయం తెలిసిందే. దాంతో అన్ని జట్లలో భారీ మార్పులు జరిగే అవకాశం ఉంది.మెగా వేలం రూల్స్ ప్రకారం నలుగురు, ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉండటంతో జట్లన్నీ పూర్తిగా మారిపోనున్నాయి. ఐపీఎల్ మెగా వేలానికి సంబంధించి ఇప్పటికే బీసీసీఐ ప్రణాళికలు మొదలుపెట్టింది. ఈ ఏడాది డిసెంబర్‌లో మెగా వేలం నిర్వహించే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే రిటెన్షన్ పాలసీని రూపొందించడంపై ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఫోకస్ పెట్టింది.ఇప్పటికే 10 ఫ్రాంచైజీల ఓనర్లతో చర్చలు జరిపినట్లు కూడా వార్తలు వచ్చాయి. అతి త్వరలోనే రిటెన్షన్ పాలసీని ప్రకటించనుంది. అయితే రోహిత్ శర్మ, సూర్యకుమార్ యాదవ్.. ముంబై ఇండియన్స్‌ను వీడేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ముంబై ఇండియన్స్ రిటెన్షన్‌కు రోహిత్, సూర్య ఒప్పుకోలేదని తెలుస్తోంది.ఈ ఇద్దరిలో ఒకరు ఢిల్లీ క్యాపిటల్స్, మరొకరు లక్నో సూపర్ జెయింట్స్ జట్టులోకి వెళ్తారనే ప్రచారం జరుగుతోంది. రోహిత్ శర్మ సారథ్యంలో ముంబై ఇండియన్స్ ఐదు సార్లు విజేతగా నిలిచింది. అయితే రోహిత్ శర్మ కెరీర్ చివరి దశలో ఉండటంతో టీమ్ భవిష్యత్తు గురించి ఆలోచించిన ముంబై ఇండియన్స్.. హార్దిక్ పాండ్యాను సారథిగా ఎంపిక చేసింది. కానీ ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.



# టీ20 కెప్టెన్ రేసు నుంచి హార్దిక్ పాండ్యాను అందుకే తప్పించాం? చీఫ్ సెలక్టర్ షాకింగ్ కామెంట్స్..



శ్రీలంక పర్యటనకు వెళ్లే ముందు టీ20, వన్డే జట్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే, టీ20లకు సూర్యకుమార్ యాదవ్, వన్డేలకు రోహిత్ శర్మను సారథిగా నియమించారు.ఈ క్రమంలో నేడు తొలి సారి మీడియా ముందుకు వచ్చిన టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కీలక విషయాలను వెల్లడించారు. అలాగే, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వారి ప్రకారం, హార్దిక్ పాండ్యాను పట్టించుకోకుండా సూర్యకుమార్ యాదవ్‌ను టీ20 జట్టుకు కెప్టెన్‌గా చేయాలని నిర్ణయించారు. ఈ క్రమంలో హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ అతనికి శాపంగా మారిందని తెలిపారు. కాగా, శ్రీలంక పర్యటనలో భారత జట్టు మూడు టీ20లు, మూడు వన్డేలు ఆడాల్సి ఉంది. **హార్దిక్ పాండ్యా కార్డు ఎందుకు కట్ చేశారు?**అజిత్ అగార్కర్ మాట్లాడుతూ, 'ఫిట్‌నెస్ ఒక స్పష్టమైన సవాలు. ఎక్కువ సమయం అందుబాటులో ఉండే ఆటగాడిని మేం కోరుకుంటున్నాం. సూర్య అత్యుత్తమT20 బ్యాట్స్‌మెన్‌లలో ఒకడు. కెప్టెన్‌గా అన్ని మ్యాచ్‌లలో ఆడే అవకాశం ఉంది. అతను కెప్టెన్‌గా ఉండటానికి అర్హుడని మేం భావిస్తున్నాం" అంటూ చెప్పుకొచ్చాడు.స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా గురించి అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. 'హార్దిక్ లాంటి ప్రతిభను పొందడం కష్టమే, ఫిట్‌నెస్ సాధించడం కూడా కష్టమే. మాకు మరికొంత సమయం ఉంది. మేం కొన్ని విషయాలను పరిశీలించవచ్చు. ఫిట్‌నెస్ ఒక స్పష్టమైన సవాలు. మేం ఎక్కువ సమయం అందుబాటులో ఉండే ఆటగాడిని కోరుకున్నాం. మేం డ్రెస్సింగ్ రూమ్ నుంచి సాధారణ అభిప్రాయాన్ని కూడా తీసుకున్నాం' అంటూ చెప్పుకొచ్చాడు.**వన్డే కెప్టెన్‌గా రోహిత్ శర్మ..**టీ20 జట్టుకు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహించనున్నాడు. దీని తర్వాత కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆగస్టు 2, 4, 7 తేదీల్లో వన్డే మ్యాచ్‌లు జరుగుతాయి. టీ20 ప్రపంచకప్ గెలిచిన తర్వాత టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల నుంచి రిటైరైన రోహిత్ శర్మ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

# ఈరోజు పొగిడిన నోళ్లే రేపు తిడతాయి.. జాన్వీ కపూర్ సంచలన వ్యాఖ్యలు వైరల్




బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ గురించి మనందరికీ తెలిసిందే. దివంగత హీరోయిన్ అతిలోకసుందరి శ్రీదేవి ముద్దుల కుమార్తెగా సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన జాన్వీ కపూర్ హీరోయిన్గా తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరచుకుంది.టాలీవుడ్ బాలీవుడ్ అని భాషతో సంబంధం లేకుండా వరుసగా అవకాశాలను అందుకుంటూ దూసుకుపోతోంది. ఇకపోతే త్వరలోనే ఈమె ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధంగా ఉన్న విషయం తెలిసిందే. ఇకపోతే జాన్వీ కపూర్ తాజాగా నటించిన చిత్రం ఉలఝ్.ఈ సినిమా త్వరలోనే విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ జాన్వీ కపూర్ వరుసగా ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు.ఈ ఇంటర్వ్యూలో భాగంగా తాజాగా ఆమె సోషల్ మీడియాలో వచ్చిన ట్రోల్స్ పై స్పందించారు. ఈ సందర్భంగా జాన్వి కపూర్ మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో వచ్చే విమర్శలను సీరియస్గా తీసుకోవాల్సిన అవసరం లేదు. ఎందుకంటే సోషల్ మీడియా కల్చర్ అది.నువ్వు పబ్లిక్ ఫిగర్ అయినా, కాకపోయినా ఇలాంటివి నిరంతరం జరుగుతూనే ఉంటాయి. కాబట్టి ఆ కామెంట్స్ కు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఒక విషయంలో ఈరోజు పొగిడిన వాళ్లే, అదే విషయంపై రేపు తిడతారు.ముక్కూ, మొఖం తెలియని వాళ్లు ఏదో అన్నారని ఇంట్లో కూర్చొని ఏడవడం ఎందుకు. మనకు మనమే ప్రాధాన్యం ఇచ్చుకోవాలి అని చెప్పుకొచ్చింది జాన్వి కపూర్.ఈ సందర్భంగా ఆమె చేసిన వ్యాఖ్యలపై నేటిజన్స్ స్పందిస్తూ సూపర్ గా చెప్పారు మేడం అంటూ కామెంట్లు చేస్తున్నారు. సోషల్ మీడియాలో వచ్చే విషయాలను పట్టించుకోకపోవడం బెటర్ అంటూ కామెంట్లు చేస్తున్నారు. కాగా ఉలఝ్ సినిమా విషయానికి వస్తే.. జాతీయ అవార్డు గ్రహీత సుధాంశు సరియా ఈ సినిమాను తెరకెక్కించారు.జంగ్లీ పిక్చర్స్ సంస్థ ఈ మూవీని నిర్మించింది. జాన్వీ ఇందులో ఇండియన్ ఫారిన్ సర్వీస్ అధికారిణిగా కనిపించనుంది. ఈ పొలిటికల్ థ్రిల్లర్లో గుల్షన్ దేవయ్య, రాజేశ్ థైలాంగ్ ముఖ్య పాత్రల్లో నటించారు.

# సినిమా వాళ్ళ దెబ్బకి విశ్వక్ సేన్ అడ్రస్ మార్చేశాడట



విశ్వక్ సేన్.. ఈమధ్య ఎక్కడ చూసినా ఈ కుర్ర హీరో హడావిడి ఎక్కువగా కనిపిస్తుంది. తనతో పాటే ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన చాలామంది అడ్రస్ గల్లంతయితే ఇతడు మాత్రమే తనదైనా మాటల తీరుతో, స్క్రిప్ట్ సెలక్షన్స్ తో మంచి సినిమాలు తీసి అందరి దృష్టిలో పడ్డాడు.కేవలం హీరో గానే కాదు ఇటీవల కాలంలో నిర్మాతగా, డైరెక్టర్ గా కూడా మారాడు. తన సినిమాలను తానే సొంతంగా తీసుకుంటున్నాడు. మరి ఇంత బ్యాక్గ్రౌండ్ ఉన్న విశ్వక్ సేన్ ఈ మధ్యకాలంలో ఎవరికి దొరక్కుండా అడ్రస్ మార్చేశాడట. అందులో విశేషమేముందండి ఇల్లు మారారేమో అని అనుకుంటున్నారేమో.విషయం అదే అయినప్పటికి అందులో కాస్త విశేషం కూడా ఉంది. సినిమా వాళ్ల దెబ్బకే విశ్వక్ సేన్ ఇల్లు మారాడట. మరి అంతలా జనాలు ఆయన్ని ఏమి ఇబ్బంది పెట్టారు అనే విషయాన్ని ఈ ఆర్టికల్ లో తెలుసుకునే ప్రయత్నం చేద్దాం.విశ్వక్ సేన్ చాలా బాగా మాట్లాడుతాడు. బాగా సినిమాలు తీస్తాడు.అంతే బాగా స్టేజిపై తన స్పీచ్ తో ఇరగదీయగలడు. అందుకే ఈ మధ్యకాలంలో చిన్నా సినిమా పెద్ద సినిమా అనే తేడా లేకుండా చాలామంది విశ్వక్ సేన్ తో ట్రైలర్, టీజర్ లాంచ్ చేయించుకోవడమే కాదు. ఏకంగా ప్రీ రిలీజ్ ఈవెంట్ లకి కూడా అతనినే గెస్ట్ గా పిలుస్తున్నారు. విశ్వక్ సేన్ స్టేజ్ పైన నాలుగు మాటలు మాట్లాడితే సదరు సినిమా వారికి ప్రమోషన్ అవుతుంది అనే తాపత్రయంతో అలా ప్రతి ఒక్కరూ విశ్వక్ సేన్ ఇంటికి డైరెక్ట్ గా వెళ్ళిపోతున్నారట.మొదట్లో తన వల్ల ఒక సినిమాకి ఎంతో కొంత లాభం జరుగుతుంది అంటే రావడానికి ఎలాంటి ఇబ్బంది పడలేదు. కానీ రాను రాను వీటి వల్ల తనకు ఖాళీ లేకుండా పోతుందట. ప్రతి ఒక్కరూ నేరుగా ఇంటికి వచ్చేసి తమ సినిమాకి ఏదో ఒకటి చేయండి అంటూ అడుగుతున్నారట.కొన్నాళ్లు భరించిన తర్వాత విశ్వక్ సేన్ ఇక లాభం లేదు అనుకొని ఫిలింనగర్ లో తన సొంత ఇల్లును కాదు అనుకుని గచ్చిబౌలిలో కొనుక్కున్న అపార్ట్మెంట్ లోకి షిఫ్ట్ అయిపోయాడట. మాదాపూర్ లోని తన ఆఫీస్ కి కూడా చాలా తక్కువగా వస్తున్నారట.ఇలా టాలీవుడ్ లోని చిన్న సినిమాల దెబ్బకు విశ్వక్ సేన్ సొంత ఇంటిని వదులుకొని చిన్న ఫ్లాట్ లోకి షిఫ్ట్ అవడమే ఇప్పుడు అందరికి ఆసక్తిని కలిగిస్తుంది. ఇక విశ్వక్ సేన్ సినిమాల విషయానికొస్తే ఇటీవల గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి చిత్రాన్ని విడుదల చేసిన సంగతి మనందరికి తెలిసిందే. ఈ సినిమాకి మిక్సిడ్ టాక్ వచ్చింది.

# లెక్కేసి మరీ కొడుతున్న చిరంజీవి.. మెగాస్టార్ ఆశలన్ని ఆ సినిమాపైనే.!



ప్లానింగ్ అంటే విశ్వంభర.. విశ్వంభర అంటే ప్లానింగ్.. అందులో మాత్రం తగ్గేదే లే అంటున్నారు దర్శకుడు వశిష్ట. ఒక్క అనుభవమే ఉన్నా.. షూటింగ్ విషయంలో మాత్రం 10 ల అనుభవం చూపిస్తున్నారు వశిష్ట.200 కోట్ల ను ఈయన డీల్ చేస్తున్న విధానానికే అంతా ఫిదా అవుతున్నారు. అసలు విశ్వంభర అప్డేట్స్ ఏంటి..? ఇంకా షూట్ ఎంత బ్యాలెన్స్ ఉంది..? చిరంజీవి ఫోకస్ అంతా ఇప్పుడు విశ్వంభరపైనే ఉంది.ఈ చిత్ర షూటింగ్ ఇప్పటికే 70 శాతం పూర్తైంది. ఇందులో త్రిష హీరోయిన్గా నటిస్తున్నారు. స్టాలిన్ తర్వాత చిరంజీవి, త్రిష రెండోసారి జోడీ కడుతున్నారు. మధ్యలో ఆచార్య అనుకున్నా.. జస్ట్ మిస్ అయిపోయింది ఈ జోడీ.త్రిషతో పాటు మరో ఐదుగురు హీరోయిన్లు విశ్వంభరలో నటిస్తున్నారు. అంజి తర్వాత చిరంజీవి నటిస్తున్న సోషియో ఫాంటసీ ఇది. అందులోనూ నమ్రత శిరోద్కర్తో పాటు రీమా సేన్, రమ్యకృష్ణ, రాజ్యలక్ష్మి రాయ్, అల్ఫోన్సా లాంటి హీరోయిన్లు స్పెషల్ అప్పియరెన్స్ ఇచ్చారు.విశ్వంభరలోనూ ఆషికా రంగనాథ్, సురభి, ఇషా చావ్లా, మీనాక్షి చౌదరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగస్ట్లో షూటింగ్ పూర్తి చేసి.. చిరు పుట్టినరోజున టీజర్ ప్లాన్ చేస్తున్నారు వశిష్ట.చిరంజీవి ఇంట్రో సాంగ్, స్పెషల్ సాంగ్, క్లైమాక్స్ సీక్వెన్స్ మాత్రమే బ్యాలెన్స్ ఉన్నాయి. మరో నెల రోజుల్లో ఇవి పూర్తి కానున్నాయి. 200 కోట్లకు పైగా బడ్జెట్తో యువీ క్రియేషన్స్ ఈ ను నిర్మిస్తుంది.2025, జనవరి 10న సంక్రాంతి కానుకగా విశ్వంభర విడుదల కానుంది. ఈ కోసం బెంగళూరులో మ్యూజిక్ సిట్టింగ్స్ ఏర్పాటు చేసారు కీరవాణి.

# వీటి ఆధారంగా 'కల్కి' రెండు భాగాలు: ఫొటో పంచుకున్న నాగ్ అశ్విన్



ఇంటర్నెట్ డెస్క్: దర్శకుడు నాగ్ అశ్విన్ 'కల్కి 2898 ఏడీ' విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఈ క్రమంలో సినిమాకి సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలను తరచూ సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు.తన ఇన్స్టాగ్రామ్ ఖాతాలో సోమవారం ఆయన ఓ ఆసక్తికర ఫొటో పంచుకున్నారు. "సైంటిఫిక్, రేషనల్ మెథడ్ ఆధారంగా 'కల్కి'ని రెండు భాగాలు చేయాలనుకున్నాం" అని రాసుకొచ్చారు. ఈ చిత్రాన్ని ముందు రెండు భాగాలుగా తీయాలని అనుకోలేదని, కొన్ని రోజుల చిత్రీకరణ తర్వాత ఆ నిర్ణయం తీసుకున్నట్లు అశ్విన్ సినిమా విడుదలకు ముందు ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ పాన్ ఇండియా మూవీ జూన్ 27న విడుదలై, ఇటీవల రూ. 1000 కోట్ల క్లబ్లో చేరిన సంగతి తెలిసిందే. ఆ రికార్డు నెలకొల్పిన ఏడో భారతీయ చిత్రమిది. విజువల్స్, కథా ప్రపంచం అన్ని వర్గాల ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భైరవ, కర్ణుడుగా ప్రభాస్, సుప్రీం యాస్కిన్గా కమల్ హాసన్, అశ్వత్థామగా అమితాబ్ బచ్చన్ నట విశ్వరూపం చూపించారు. పార్ట్– 2పై అంచనాలు పెంచేశారు. ప్రొడక్షన్ డిజైనర్ నితిన్ జిహానీ తాజా ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'కల్కి 2'పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మొత్తం ఏడు కాంప్లెక్స్లు ఉండగా 'కల్కి 1'లో ఒక్క కాంప్లెక్సే చూపించామని, మిగిలిన వాటికీ సుప్రీం యాస్కిన్ నాయకుడిగా ఉంటాడని తెలిపారు. ఆ కాంప్లెక్స్లు వేర్వేరు ప్రదేశాల్లో ఉంటాయని, అక్కడ జరిగే విషయాల గురించి యాస్కిన్.. కలికి తెలియజేస్తాడంటూ ప్రేక్షకుల్లో అంచనాలు పెంచేశారు.

# డిజిటల్ లో బిజీ అవుతున్న నాగార్జున.. మన్మధుడు ఈజ్ బ్యాక్.!



నాగార్జున నెక్స్ట్ ఏంటి..? నా సామిరంగా హిట్ అయిన తర్వాత కూడా ఎందుకు గ్యాప్ తీసుకుంటున్నారు..? నేడో రేపో కొత్త అనౌన్స్ చేస్తారనుకుంటే.. ఊహించని రీతిలో డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నారు ఈ సీనియర్ హీరో.సడన్గా బిగ్ బాస్ సీన్లోకి వచ్చేసిందిప్పుడు.. మరి ఈ లెక్కన నాగ్ హీరోగా చేయబోయే నెక్స్ట్ మూవీకి ఎంత టైమ్ పడుతుంది..? సంక్రాంతికి నా సామిరంగా అంటూ వచ్చి మంచి విజయం అందుకున్నారు నాగార్జున.నాగార్జున నెక్స్ట్ ఏంటి..? నా సామిరంగా హిట్ అయిన తర్వాత కూడా ఎందుకు గ్యాప్ తీసుకుంటున్నారు..? నేడో రేపో కొత్త అనౌన్స్ చేస్తారనుకుంటే.. ఊహించని రీతిలో డిజిటల్ వైపు అడుగులు వేస్తున్నారు ఈ సీనియర్ హీరో.సడన్గా బిగ్ బాస్ సీన్లోకి వచ్చేసిందిప్పుడు.. మరి ఈ లెక్కన నాగ్ హీరోగా చేయబోయే నెక్స్ట్ మూవీకి ఎంత టైమ్ పడుతుంది..? సంక్రాంతికి నా సామిరంగా అంటూ వచ్చి మంచి విజయం అందుకున్నారు నాగార్జున.దీనికి ముందు చేసిన ఘోస్ట్ దారుణంగా నిరాశ పరిచింది. అయితే సంక్రాంతికి వచ్చినపుడు మాత్రం సత్తా చూపిస్తున్నారు నాగ్. 2021లో బంగార్రాజుతోనూ బంపర్ హిట్ కొట్టారు ఈ సీనియర్ హీరో.అందుకే 2025 సంక్రాంతికి కూడా ఓ ప్లాన్ చేస్తానని ఆ మధ్య ప్రకటించారీయన. నాగార్జున ప్రస్తుతం హీరోగా లేం చేయట్లేదు. శేఖర్ కమ్ముల దర్శకత్వంలో ధనుష్ హీరోగా నటిస్తున్న కుబేరాలో మాత్రం కీలక పాత్రలో నటిస్తున్నారు.కథలో అతి ముఖ్యమైన పాత్ర ఇది. పాన్ ఇండియన్ గా తెరకెక్కుతున్న కుబేరాపై అంచనాలు బాగానే ఉన్నాయి. ఇది సెట్స్పై ఉండగానే తాజాగా బిగ్ బాస్ 8పై అనౌన్స్మెంట్ ఇచ్చారు నాగ్.బిగ్ బాస్ 3 నుంచి నాగార్జున హోస్ట్గా కంటిన్యూ అవుతున్నారు. కనీసం 3 నెలలు ఈ షోపై ఫోకస్ చేస్తారీయన. ఈ లెక్కన సెప్టెంబర్ తర్వాతే నాగ్ కొత్త ఉండబోతుంది.గతంలో బంగార్రాజు, నా సామిరంగా లాంటి ల్ని 3 నెలల్లో పూర్తి చేసి.. సంక్రాంతికి విడుదల చేసారు కింగ్. ఈ సారి కూడా ఇదే సీన్ రిపీట్ చేస్తారేమో చూడాలిక.

# గ్లామర్ గేట్లు ఎత్తేస్తున్న కీర్తి సురేష్.. అందుకోసమే అంటూ వినిపిస్తున్న గుసగుసలు

కీర్తి సురేష్.. ఈ ముద్దుగుమ్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చేసింది తక్కువ లే అయిన మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ బ్యూటీ. నేను శైలజ తో టాలీవుడ్ కు పరిచయమైన కీర్తిసురేష్ తొలి తోనే మంచి క్రేజ్ను సొంతం చేసుకుంది.ఆ తర్వాత ఈ అమ్మడు వరుసగా లు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. మహానటి తో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయింది.ప్రస్తుతం తెలుగు, తమిళ ల్లో బిజీగా ఉంది. కాగా ఎప్పుడూ సంప్రదాయ దుస్తులను ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది ఈ ముద్దుగుమ్మ. ల్లో కూడా ఎక్కడా బోల్డ్ రోల్స్ ఎంచుకోలేదు ఈ అమ్మడు. ఇదిలా ఉంటే ఈ మధ్యకాలంలో కీర్తి సురేష్ గ్లామర్ గేట్లు ఎత్తేస్తుంది.సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటించిన సర్కారు వారి పాట లో కాస్త గ్లామరస్ గా కనిపించింది ఈ అమ్మడు. ఇక ఇప్పుడు పూర్తిగా గ్లామర్ అవతార్లో మెరుస్తోంది. రీసెంట్ డేస్ లో ఆమె డ్రస్సింగ్ అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అయితే కీర్తిసురేష్ ఇప్పుడు బాలీవుడ్లోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతుంది. హిందీ చిత్ర పరిశ్రమ గాలికి ఆమె ఇంతలా మారిపోయారా అనే ప్రశ్న తలెత్తుతోంది. బాలీవుడ్ లో చాలా మంది హీరోయిన్స్ గ్లామర్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు. రొమాంటిక్ సీన్స్ లో నటించడానికి, బోల్డ్ గా కనిపించడానికి అస్సలు మొహమాటపడరు. ఇక కీర్తి కూడా ఇప్పుడు గ్లామరస్ గా కనిపిస్తుండటంతో హిందీలో నెట్టుకురావాలంటే ఆ మాత్రం ఉండాలి అని నెటిజన్స్ గుసగుసలాడుకుంటున్నారు.రీసెంట్ గా తమిళ వన్ ఆడియో లాంచ్ ఈవెంట్లో కీర్తి సురేష్ కనిపించింది. ఈ ఈవెంట్ లో గ్లామరస్ గా కనిపించింది ఈ చిన్నది. చీర కట్టుకున్నా కూడా తన అందంతో ఆకట్టుకుంది. దాంతో ఆమె లుక్ అందరినీ ఆకర్షిస్తోంది. నటనకు ప్రాధాన్యమున్న, సంప్రదాయ పాత్రలు చేసిన ఈ బ్యూటీ ఇంతలా ఎలా ఇంతలా మారిపోయిందేంటీ అని అంతా షాక్ అవుతున్నారు. ఇక హిందీలో కీర్తి సురేష్ 'బేబీ జాన్' లో నటిస్తోంది. ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ తమిళ 'తేరి'కి రీమేక్. వరుణ్ ధావన్ హీరోగా చేస్తున్నాడు. వరుణ్కి జోడీగా కీర్తి సురేష్ నటిస్తుంది. హిందీలో తొలి హిట్ అయితే భవిష్యత్తులో ఎన్నో ఆఫర్లు వస్తాయి. అందుకు ఉదాహరణ రష్మిక మందన్న.. ఈ అమ్మడు ఇప్పుడు నార్త్ లో బిజీగా ఉంది. ఆమెకు ఇప్పుడు బాలీవుడ్లో డిమాండ్ పెరిగింది. అదేవిధంగా కీర్తి సురేష్ భవిష్యత్తులో హిందీ చిత్రసీమలో బిజీ అవుతుందో లేదో చూడాలి.

